నేడు ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మార్పులు చేర్పులు, తొలగింపుల కసరత్తు తరువాత సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షగిలి షన్మోహన్ చిత్తూరు జిల్లా ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు. సోమవారం తుది ఓటర్ల జాబితా విడుదల తరువాత జాబితాలో మన ఓటు ఉందా.. లేదా? అనేది పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతిపక్షం అరోపిస్తున్నట్లు దొంగ ఓట్లు విషయం పరిశీలించుకొని అందులో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వ్యక్తుల ఓట్లను తొలగించారా.. లేదా? అనే విషయం పరిశీలించుకోవచ్చు. అర్హత ఉండి ఓటును తొలగిస్తే ఎన్నికల అధికారి గా వ్యవహరించే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. ఓటరు తుది జాబితాలో మన ఓటు ఉందా అనే విషయాన్ని ఓటరు జాబితా అందుబాటలో లేని వారు ఎన్నికల సంఘం యాప్‌లో మొబైల్‌లోని ప్లేస్టోర్‌లో ఓటరు హెల్ప్‌లైన్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోని పరిశీలించుకోవచ్చు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది. మనల్ని పాలించే వ్యక్తులను ఓనుకొనే ఆయుధం ఈ నేపథ్యంలో ఎవరి ఓటు వారు కాపాడు కోవాల్సిన అవసరం ఉంది ఈనెల 22 సోమవారం విడుదల కానున్న తుది ఓటర్ల జాబితాలో మన ఓటును పరిశీలించు కోవాలి. ఓటు బదిలీ, పేరు, చిరునామా తప్పుగా ఉంటే సవరించుకోవాలి. ఓటరు తుదిజాబితా విడుదల తరువాత కూడా అర్హుత కలిగి ఓటు జాబితాలో పేరు లేకున్నా. చిరునమాలు మార్పు కోసం ఫాం 7,8 ద్వారా సరి చేసుకొనే అవకాశం ఎన్నికల నోటిఫికేషన్ విడదల చేసేంత వరకు ఉంటుంది. పోలింగ్ బూత్ పరిధిలో 14 వేల ఓట్ల మాత్రమే ఉండాది. పోలింగ్ బూత్ దూరంగా ఉన్నా.. స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవడానికి ఇబ్బంది కర పరిస్థితులున్నా జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.

అర్హత కలిగిన ఓటు తొలగిస్తే

ఓటరు జాబితాలో అర్హులైన తమ ఓటు లేకుంటే కలెక్టర్‌కు రాతపూర్వకంగా పిర్యాదు చేయ వచ్చు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్థాయి అధికారితో విచారణ జరిపి ఎక్కడ పొరబాటు జరిగిందో గుర్తించాల్సి ఉంటుంది. ఓటును తొలగించాలని ఫారం -7 ఎవ్వరైనా ఫిర్యాదు చేశారా లేక అధికారులే తొలగించారా? విచారణ జరిపి సమాచారం అందిస్తారు. అక్రమంగా తొలగిస్తే ఫారం -7 ద్వారా అర్హత ఉన్న మన ఓటును తొలగించారంటూ జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.

ఓటు ఉందా.. లేదా? తెలుసుకోవచ్చు

ఓటరు జాబితాలో మన ఓటు ఉందా.. లేదా? అనే విషయాన్ని మొబైల్ ద్వారా తెలుసుకొనే వెసులుబాటు ఎన్నికల కమిషన్ కల్పించింది. మన మొబైల్‌లో ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఓటరు హెల్ప్‌లైన్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ముందు మన మొబైల్ నంబర్‌తో రిజిస్టరు చేసుకోవాలి. తరువాత డౌన్‌లోడ్ ఈ- ఎపిక్ అనే అప్షన్‌పై క్లిక్ చేయాలి. మన వద్ద ఓటరు ఐడి నెంబరు ఉంటే సర్చ్ బై ఎపిక్ నంబర్ అనే అప్షన్‌పై క్లిక్ చేయాలి. లేకుంటే సర్చ్ బై డిటొల్స్ పై క్లిక్ చేయాలి. అక్కడ కనిపించే వివరాలు ఎంటర్ చేస్తే మన ఓటర్ ఐడి చూపుతుంది. ఇలా మన ఓటు ఓటరు జాబితాలో ఉందో లేదో తెలుసుకోవచ్చు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు..

- అంగన్వాడీ సిబ్బంది రాస్తారోకో
- చలో విజయవాడకు పయనం
- 41వ రోజుకు సమ్మె

బైరెడ్డిపల్లిలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: తమ సమస్యలు పరిష్కరించే వరకు తమ సమ్మె కొనసాగుతుందని, ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా ఉద్యమం ఆపేది లేదని అంగన్‌వాడీలు హెచ్చరించారు. తమపై విధించిన ఆంక్షలను నిరసిస్తూ తలపెట్టిన 'చలో విజయవాడ'కు జిల్లాలో పలు ప్రాంతాల నుంచి అంగన్‌వాడీలు తరలి వెళ్లారు. బైరెడ్డిపల్లి మండల ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె 40వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బైరెడ్డిపల్లి టు పుంగనూరు జాతీయ రహదారిలోని తహశీల్దారు కార్యాలయం సమీపాన గల జాతీయ రహదారిలో అంగన్‌వాడీ సిబ్బంది రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె 45 రోజులకు చేరుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమని శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుండగా ఎవరూ పట్టించుకోని కారణంగా రాస్తారోకో చేయాల్సి వస్తోందని ప్రభుత్వం స్పందించకపోతే తీవ్రత అధికమవుతుందని అంగన్వాడి సిబ్బంది, సిఐటియు, ఐఎఫ్‌టియు సంస్థలు అండదండలతో ఉపాధ్యాయ ఫెడరేషన్ సిబ్బందితో కలిసి రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే వెనక్కి తగ్గేదేలేదని, రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండలం ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు

చిత్తూరు జిల్లా నుండి చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లిన ప్రాజెక్టుల వివరాలు

1. కుప్పం ప్రాజెక్టు నుంచి - 200 మంది
2. శాంతిపురం -150 మంది
3. కార్వేటినగరం- 60 మంది
4. పుంగనూరు- 30 మంది
5. పలమనేరు- 30 మంది
6. బంగారుపాళ్యెం- 5 మంది

కట్టమంచి రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: గుంతలతో ప్రయాణికులకు నరకం చూపిస్తున్న కట్టమంచి - సాంబయ్య కండ్రిగ రోడ్డును ఎపిఎస్ ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి తన సొంత నిధులు రూ. 50 లక్షలు ఖర్చు చేసి మరమ్మతులకు చేపట్టారు. గుంతలు తేలిన రోడ్డును మరమ్మతులు చేయాలంటూ కట్టమంచి, సాంబయ్య కండ్రిగ వాసులు సుదీర్ఘంగా ఫోరాటం చేస్తున్నారు. ఆర్‌అండ్‌బి, మున్సిపల్ అధికారులు ఒకరిపై ఒకరు చాటుకుంటున్నారు. ప్రజల అష్టకష్టాలను చూసిన విజయానందరెడ్డి తన సొంత నిధులతో రోడ్డును బాగు చేసేందుకు ప్రయత్నించిన విజయానందరెడ్డి దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు..

అంతా 'అక్రమం'!

- నిబంధనలకు నీళ్లు
- ఇసుక రీచ్ కాంట్రాక్టర్ల నిర్వాకం
- నిద్రావస్థలో మైనింగ్, రెవెన్యూ అధికారులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు

ఇసుక అక్రమ తవ్వకాలకు నిదర్శనం ఇదే..

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: అక్కడ, ఇక్కడ అని కాదు.. జిల్లాలోని అనేక ఇసుక రీచ్‌లతో అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. అట్టుకట్ట వేయాల్సిన మైనింగ్, రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో నోరుమెదపని పరిస్థితి. ఎన్నికల్లో కోట్లు ఖర్చు చేసి ప్రజా ప్రతినిధులు ఇసుక రీచ్‌లు, అక్రమ మద్యం అమ్మకాల ద్వారా ఆదాయాల లోటును పూడ్చుకొనే పనిలో పడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిత్తూరు, జీడి నెల్లూరు, గుడిపాల, తవణంపల్లి, యాదమరి ఇలా ఆయా ప్రాంతాల్లో అధికార పార్టీకి చెందిన నేతలు ఇసుక అక్రమ రవాణా ఆదాయ మార్గంగా ఎంచుకున్నట్లు ఆప్రాంతాల్లోని ప్రజలు వాపోతున్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు సైతం వెనకాడడంలేదని అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదంటున్నారు. కలికిరి మండలంలో గుండ్లూరు ఇసుక రీచ్ కాంట్రాక్టర్ మైనింగ్ నిబంధనలను తుంగలో తొక్కుతు న్నారు. రైతులు అనేకసార్లు భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపో తున్నాయని గొంతు చించుకొని కొట్టుకుంటున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మైనింగ్ అధికారులు కాంట్రాక్ట్ కి ఇచ్చిన నిబంధనల్లో స్పష్టంగా 10 మీటర్ల లోపు ఉంటే జేసీబిలతో తవ్వకాలు చేపటరాదనే నిబంధనలు ఉన్నాయి. వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా ఇష్టా రాజ్యంగా హిటాచి లను ఉపయోగించి ఇసుకను ట్రిప్పర్స్ ద్వారా తరలిస్తున్నారు. కూలీల ద్వారా ఇసుక తవ్వకాలు చేపటాలని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను జేసీబి, ఇటాచీల ద్వారా తవ్వకాలు చేపట్టి యద్ఛేగా తరలిచేస్తున్నారు. లైసెన్స్ ఓ చోట త్వకాలు మరోచోట గుండ్లూరు రీచ్ కి ఇచ్చిన లైసెన్స్ తీసుకొని చీకటి పల్లి ఇసుక రీచ్ నుంచి భారీ స్థాయిలో ఇసుక తరలిస్తున్నారని చీకటిపల్లి రైతులు చెబుతున్నారు. అక్రమంగా ఇసుకను తరలించడంవల్ల తమ వాగుల్లో నీరు ఇంకిపోయి పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలను స్థానిక తహశీల్దార్, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అనేకసార్లు ఇసుక లారీలను అడ్డుకున్న అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదు. మండలంలో ఇసుక రీచ్ లు రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో నడుస్తాయి. ఇక్కడ రెవెన్యూ అధికారులు మాత్రం వాటి జోలికి పోవడం లేదు. కాంట్రాక్టుర్లు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి అధికారులు నిమ్మకుంటున్నారనే అరోపలున్నాయి. ఇసుక రీచ్ కాంట్రాక్టర్లకు రైతులకు గొడవలు అవుతున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పర్మిషన్ లకు మించి అదనంగా తరలిస్తున్నారు. ఇసుక రీచ్ లో సీసీ కెమెరాలు ఉండాలని ప్రభుత్వ నిబంధన. ఇక్కడ మాత్రం అలాంటివి ఏమీ లేవు. ఇసుకను ఎవరికి.. ఎందుకు..ఏ అసరాల కోసం ఇసుక ఎన్ని లోడ్లు ఇస్తున్నారో స్పష్టంగా రాసి ఇవ్వాలి. ఆ రసీదుల్లో నంబర్ల ప్రకారం వాడాలి. ఇక్కడ ఏమి పాటించకపోయినా మైనింగ్ అధికారులు మాత్రం ఆ వైపున వచ్చే పరిస్థితి లేదు. రైతులను,ప్రజల కూడా పట్టించుకోకుండా మైనింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైంది కాదు. చిత్తూర్ లో ఉన్న మైనింగ్ ఏడి తో మేం మాట్లాడుకుంటామని నాకు పర్మిషన్ ఇచ్చారని కాంట్రాక్టర్లు చెప్తుంటే ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతునారో అర్థమవుతుంది. మైనింగ్ రూల్స్ ఒక్కటి కూడా పాటించడం లేదు. రెవెన్యూ అధికారులు మీరు మీరు చూసుకోండి 'మాకేం సంబంధం' అని రైతులకు చెబుతున్నారు. గుండ్లూరు ఇసుక రీచ్ లో భారీ స్థాయిలో ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి చుట్టుపక్కల వందల ఎకరాల రైతులు వ్యవసాయం నష్టపోతున్నారు. కాంట్రాక్టు మీద అంత ప్రేమ ఎందుకు అర్థం కాని పరిస్థితి. సామాన్య ప్రజలు ఇసుకకు కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. సొంత ఊర్లో సొంత ఇసుకను కూడా రైతులు తీసుకునే పరిస్థితి లేదు. ఇసుకతో కాంట్రాక్టర్ మాత్రం కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాంటి లోపాలు జరగకూడదని స్పష్టంగా సంబంధిత మంత్రి తెలియజేస్తున్న జిల్లాలోని కొన్ని ఇసుక రీచ్‌లతో ఏ మాత్రం ఎలాంటి నిబంధనలు పాటించడం లేదు ముఖ్యంగా కలికిరి మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. కలికిరి మండలంలో ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారుల తీరు బాగా లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యను జిల్లా మైనింగ్, రెవెన్యూ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతులు, ప్రజలక న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

జిల్లాలోని అనేక ఇసుక రీచ్‌ల్లో అక్రమ త్రవ్వకాలు అధికారుల అండతో కోట్ల రూపాయల ప్రజా ధనం కొల్లగొడుతున్నారు. అక్రమ ఇసుక దందాపై మైనింగ్, రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకొని అరికట్టాల్సిన బాధ్యత ఉంది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీకి చెందిన వారే ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. జిల్లా నుండి పక్క రాష్ట్రలకు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో అక్రమ రవాణా అరికట్టి ఇసుక రీచ్‌ల సమీప పొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఇసుక అక్రమ తవ్వకాలు అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలకు పూనుకోవాల్సి వస్తుంది.

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి రిశాంత్‌రెడ్డి

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

'చిత్తూరు జిల్లా స్పోర్ట్స్' ప్రారంభోత్సవంలో ఎస్పీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని చిత్తూరు ఎస్‌పి రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని జిల్లా పోలీసు గ్రౌండ్స్‌లో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ - 2024 ను కపోతాలను, బెలూన్ లను ఎగురవేసి కాగడా వెలిగించి లాంఛనంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందు క్రీడాకారుల మార్చ్ పాస్ట్‌ను తిలకించి జిల్లాలోని చిత్తూరు, పలమనేరు, నగరి సబ్ డివిజన్ ల తో పాటు ఆర్మ్డ్ రిజర్వు విభాగ క్రీడాకారుల జట్లను పరిచయం చేసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో సతమతమయ్యే పోలీస్ సిబ్బందికి మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించి వారిలో నిఘూడమై వున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే లక్ష్యంతో అలాగే స్పోర్ట్ మనలోని టాలెంట్ ను బయట పెడుతుందని, ఈ ఉద్దేశంతో క్రీడలను ప్రారంభించామని, క్రీడలలో పాల్గొనే ప్రతి ఒక్కరూ స్పోర్ట్ ను టీం వర్క్ గా పాజిటివ్ గా తీసుకుని ఆడాలని, అంతే కాకుండా స్పోర్ట్ వలన మీరు వ్యక్తి గతంగా కూడా ఎదగడానికి దోహద పడుతుందని ముఖ్యంగా విఐపి, వివిఐపి వల్ల ఎక్కువ డ్యూటీ లు ఉంటాయని దాని వల్ల ప్రతి ఒక్కరూ ఎంతో మానసిక ఒత్తడికి లోనై వుంటారని, ఇలాంటి స్పోర్ట్ వల్ల అందరం ఆ ఒత్తిడి నుండి బయట పడవచ్చని తెలిపారు. అథ్లెటిక్స్, టెన్నిస్, బాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, టగ్ అఫ్ వార్ తో పాటు పలు అంశాలలో క్రీడలు జరుగనున్నాయన్నారు. గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొని తమలోని ప్రతిభను ప్రదర్శించి క్రీడాస్ఫూర్తి తో గెలుపోటములను స్వీకరించాలని సూచించారు. క్రమశిక్షణకు మారుపేరుగా పోలీసు శాఖ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్‌పి శ్రీలక్ష్మి, ఏఆర్. అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఎస్‌బి డిఎస్‌పి. (శ్రీనివాస రెడ్డి, 3 సబ్ డివిజన్ పోలీసు అధికారులు, జిల్లాలోని అందరూ డిఎస్పీ లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

వృద్ధాప్య పింఛను కోసం నిరీక్షణ

- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ
- ఆరేళ్లు అవుతున్నా అందని వైనం

పింఛను కోసం నిరీక్షిస్తున్న రామకృష్ణ

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని కీలపల్లి గ్రామానికి చెందిన ఆరవై ఐదు ఏళ్ల బి రామకృష్ణ ఆరు సంవత్సరాలుగా వృద్ధాప్య పింఛను కోసం కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోయానని విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తాను దళిత కుటుంబానికి చెందిన వాడినని కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్నానని వాపోయారు. ఉన్న ఇద్దరు కొడుకులు వారి బతుకు తెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని తనతో పాటు భార్య కలిసి ప్రతి రోజూ కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నామని అనేకసార్లు అధికారుల చుట్టూ, నాయకుల చుట్టూ తిరిగినా ఎలాంటి ప్రయోజన లేకపోవడంతో తన ఆవేదనను విలేకరుల ముందు విన్నవించు కున్నానని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నాడు.

పుంగనూరులో ప్రజాస్వామ్యం ఖూనీ

- పెద్దిరెడ్డికి వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారులు
- గవర్నర్‌కు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఫిర్యాదు



గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్న రామచంద్రయాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరులో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడాలని ఏపీ గవర్నర్ కు భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ విజ్ఞప్తి చేశారు. ఏపీ రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి పుంగనూరులో జరుగుతున్న అరాచకాలపై ఆదివారం ఫిర్యాదు చేశారు. పుంగనూరు నియోజకవర్గంలో పోలీసులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత మనుషుల్లా వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భాతర చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన అన్ని కార్యక్రమాలను పోలీసులు బలవంతంగా అడ్డుకుంటున్నారనే విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు బిసివై కార్యకర్తలపై చేసిన దాడికి సంబంధించిన చిత్రాలు, సిఐ చెప్పుతో కొట్టిన చిత్రాలను ఫిర్యాదుతో పాటు గవర్నర్‌కు అందించారు. సంప్రదాయంగా జరుపుకునే పండుగలకు కూడా అనుమతుల పేరుతో పోలీసులు వేధిస్తున్న విషయాన్ని ఆయన గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. బోడె రామచంద్రయాదవ్ ఫిర్యాదును స్వీకరించిన గవర్నర్ సానుకూలంగా స్పందించారు. సాక్ష్యాధారాలను పరిశీలించి విచారణ జరిపిస్తామని తెలిపారు. అనంతరం బోడె రామచంద్రయాదవ్ మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల క్రితం పుంగనూరు నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయిలో రైతుల సమస్యల పై నియోజకవర్గంలో ఉన్న సమస్యల పై బహిరంగ సభ నిర్వహించాలని తలపెట్టామని, ఒక ప్రైవేట్ స్థలంలో స్థల యజమాని అనుమతి తీసుకొని, అన్ని సౌకర్యాలతో ఎవరికీ ఇబ్బందులు లేకుండా సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నామని, కానీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మెప్పు కోసం పోలీస్ శాఖలో ఉన్న కొంతమంది అధికారులు అక్రమంగా ఆ కార్యక్రమాన్ని అడ్డుకోవడంతోపాటు పూర్తిగా అక్కడ భయానక వాతావరణం సృష్టించారన్నారు. అక్కడున్న తమ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయడంతో పాటు కార్యకర్తలపై లాఠీచార్జి చేసి లాఠీలతో బెదిరించారని, చెప్పుల తో దాడి చేశారు. పుంగనూరు నియోజ కవర్గంలోనే కొంతమంది పోలీస్ అధికారు లు మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మెప్పు కోసం ఇలా చేయడం చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం నడుస్తోందా?' అంబేద్కర్ రాజ్యాంగం ఉందా? అనే విషయాన్ని అందరూ చర్చించు కుంటున్నారన్నారు. చిత్తూరు ఎస్పి రిషాంత్ రెడ్డి రాగానే తమకు మంచి జరుగుతుందని జిల్లా వాసులు భావించారని, అయితే శాంతి భద్రతలు అధ్వానంగా మారా యన్నారు. ఆయన ఒక వైసీపీ కార్యకర్తలా, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తిలా వ్యవహరించడం అన్యాయమన్నారు. ప్రతిపక్షాలు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి ప్రతి ఒక్కరిపై తప్పుడు కేసులు పెడుతూ ఒక భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పుంగనూరులో జరుగుతున్న పెద్దిరెడ్డి అరాచకాలతో పాటు పోలీసుల తీరుపై సాక్ష్యాధారాలతో సహా గవర్నర్‌కి ఫిర్యాదు చేశామని తెలిపారు. విచారించి చర్యలు తీసుకుంటామని గవర్నరు సానుకూలంగా స్పందించారన్నారు.

'లా' కోర్సులో స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం కోర్సుల్లో ఎల్ఎల్‌బి ఐదు సంవత్సరాలు కోర్సులో 7సీట్లు, ఎల్ఎల్‌బి మూడు సంవత్సరాలకు 13చేట్లు మిగిలి ఉన్నాయని న్యాయశాస్త్రం విభాగాధిపతి వెల్లడించారు. మాస్టర్ ఆఫ్ లా, ఎల్ఎల్ఎంలు కోర్సులు రెండు సంవత్సరాలకు స్పాట్ అడ్మిషన్ జనవరి 23 నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. ఏపీ లా సెట్ 2023, ఏపీ పీజీ లాసెట్ 2023 పరీక్షల్లో అర్హత సాధించిన మహిళా విద్యార్థినులు మాత్రమే అడ్మిషన్లకు అర్హులన్నీ వెల్లడించారు. ఈ కోర్సులో అర్హులైన విద్యార్థినులు అర్హత ప్రమాణ పత్రాలు, గుర్తింపు కార్డులు, ఫోటోలు, ర్యాంక్ కార్డులు తీసుకొనిరావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్‌లో చేరదలచిన ఆసక్తి ఉన్న విద్యార్థులకు ముఖ్య గమనిక ఏమనగా హాస్టల్ వసతి ఉండదని తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న నటి శ్రియ

ప్రాజాశక్తి-తిరుమల:

తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీనటి శ్రియా దర్శించుకుంది. ఉదయం నైవేద్య విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని, హుండీలో కానుకలు సమర్పించి శ్రియా మొక్కుల చెల్లించుకుంది. ఈసందర్భంగా ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన అందాలనటి శ్రియా తో పలువురు ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడ్డారు.

షర్మిల సభకు వెదురుకుప్పం నాయకులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: విజయవాడలో వైయస్ షర్మిల రెడ్డి పదవీ బాధ్యత స్వీకరణ మహోత్సవ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభకు చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ , వెదురుకుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందుకూరి హుమేష్, జయచంద్ర వెళ్లారు. కాంగ్రెస్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు మీడియాకు తెలిపారు.

'రిషిత రెడ్డిని అడ్డుకోవడం అప్రజాస్వామికం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని వైసిపి నాయకులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్యని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖడించారు. ఇలాంటి చర్యలు మంచి పద్ధతి కాదనీ, ప్రజాస్వామ్యవాదులు అందరూ దీన్ని ఖండించాలని పిలుపునిచ్చారు.

తప్పుగా వార్తలు రాశారని నిరసన

ప్రజాశక్తి-క్యాంపస్: ఓ దినపత్రికలు రాసిన కథనాలను వ్యతిరేకిస్తూ వైసీపీ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు మన్నం ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం యూనివర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి ఆ దినపత్రికలు తప్పుడు రాతలు రాశారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు యుగంధర్, సుకుమార్, ముని, నరేష్, శివ, శీను, బోస్ రణదీప్, మనోజ్, అజిత్, శేషు, దేవా పాల్గొన్నారు.

'నవలల్లో వ్యాపార ధోరణి వుండదు'

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలోని సెనేట్ హాల్లో ప్రసిద్ధ సాహితీవేత్త తల్లం పుల్లన్న గుప్త ధర్మనిధి ఉపన్యాసం జరిగింది. ఈ సదస్సులో 'రాయలసీమ నవలా సాహిత్యం–విశిష్టత' అనే అంశంపై ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ, ఆచార్యులు పేటశ్రీ, మేడిపల్లి రవికుమార్, మునిరత్నం, దామోదర నాయుడు, భక్తవత్సల రెడ్డి, రామచంద్రారెడ్డి, విఆర్ రాసాని తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పాకాల: పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నయ్ శంకర నేత్రాలయ ఆసుపత్రి వైద్య బృందం, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహాయ సహకారాలతో ఆదివారం ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరానికి కంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు 124 మంది హాజరయ్యారు. వీరిలో 26 మందికి ఆపరేషన్లు చేయాలని వైద్య బృందం నిర్ధారించింది. వీరిని సోమవారం మధ్యాహ్నం చెన్నయ్ శంకర్ నేత్రాలయానికి తీసుకెళ్ళి ఉచితంగా వైద్య సేవలతో పాటు భోజనము, వసతి కల్పించి ఆపరేషన్లు చేయనున్నారు. కార్యక్రమంలో మారసాని విజయబాబు, ప్రసాద్, కుప్పస్వామినాయుడు, దొరస్వామినాయుడు, తులసీరామన్ పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు: వెంకటరామరాజు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించే రాజకీయ పార్టీలకే మద్దతు ప్రకటిస్తామని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామరాజు స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2017ఏర్పడిన ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్యలో అన్ని రాజకీయ పక్షాలకు చెందిన వారు ఉన్నారని, బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షలకు పైగా ఉన్న బ్రాహ్మణుల జనాభా దామాషా ప్రకారం 10 నుంచి 15 శాసనసభ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు ఇస్తామన్న వైసిపి ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదన్నారు. నాయకులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయితే బ్రాహ్మణులకు కోట్ల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందో వారికి మద్దతుగా నిలుస్తామన్నారు. కామేశ్వర ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సుబ్బారావు, మల్లికార్జున, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలల్లో భాగంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న వారికి చీరలు పంపిణీ, క్రికెట్ టోర్నమెంట్‌లో గెలిసిన విన్నర్స్‌కి, రన్నర్స్‌కి సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలన్మాజీ, మాజీ ఎమ్మెల్యే హేమలత బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా టీడీపీలోకి 40కుటుంబాలు చేరారు. కార్యక్రమంలో కన్నయ్యనాయుడు, మనోహర్ నాయుడు, రమణయ్యయాదవ్, వీరరాఘవులు, సత్యం, ఆదిశేషయ్య, మునేయ్య, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలి: మల్లేశ్వరరావు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అనాదిగా కులవృత్తి జీవనంగా బతుకులు వెల్లదీస్తూ అనగారిన పోతున్న రజక జాతిని ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలని, ఆ దిశగా రాజకీయ పార్టీలు నిర్ణయం ప్రకటించాలని నేషనల్ ధోబి మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తిరుపతి నుంచి విజయవాడకు ఆయన తలపెట్టిన పాదయాత్ర ఆదివారం శ్రీవారి పాదాల వద్దనుండి ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అలిపిరి పాదాల మండపం వద్ద పూజాది కార్యక్రమాలు చేసి కొబ్బరికాయలు కొట్టి గోవిందా మా మొర ఆలకించి సఫలీకృతం చేయాలని ప్రార్థించారు. రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, కేశన శంకర రావు, కర్నాటక చిత్ర దుర్గ పీఠాధిపతి బసవమాసుదేవ స్వామి పాదయాత్రను ప్రారంభించారు. కార్ర్యమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు కుమ్మర క్రాంతి కుమార్, నాగరాజు గౌడ్, రజక సంఘ నేతలు మల్లెమొగ్గల ఉమాపతి, సుధాకర్, దేవానంద్, దాము, యశోద, బాలయ్య పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నారాయణవనం: విజసాయిరెడ్డిని అయ న స్వగృహంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశా రు. ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు

వైసీపీ ఇంటికెళితేనే రాష్ట్రాభివృద్ధి: టీడీపీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వైసీపీ ప్రభుత్వం ఇంటికెళితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం చిత్తూరు పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంజి మాధవయ్య పేర్కొన్నారు. ఆదివారం పుత్తూరులో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాలేదన్నారు. వైసీపీ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, రూరల్ అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

'దళితులు జగన్‌ని నమ్మరు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

జగన్ ఎన్ని డ్రామాలు చేసినా దళితులు నమ్మరని టిడిపి నేతలు బొజ్జల రిషితా రెడ్డి, చక్రాల ఉష విమర్శించారు. రాజకీయ మైలేజీ కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించినా, జగన్ దళితులకు చేసిన అన్యాయాన్ని మర్చిపోరని చెప్పారు. రిషితా రెడ్డి, ఉష ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. సుమతి, సుభాషిని, అనిత, చంద్రకళ, సుజాత, అమ్ములు, ఊహ, జైశ్రీ, అమరావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆంక్షలు

- పెద్ద ఉప్పరపల్లిలో ఆగిన పశువుల పండుగ - గ్రామస్తుల నిరుత్సాహం
- జల్లికట్టు వీక్షించడానికి వేలాది మంది రాక - వెనుదిరిగిన ప్రజలు
- మోహరించిన పోలీసులు.. రోజంతా ఉత్కంఠ

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లె గ్రామంలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన పశువుల పండుగ(జల్లికట్టు) పోలీసుల ఆంక్షలు కారణంగా ఆగిపోయింది. శనివారం ఉదయం నుండే పోలీసులు పెద్దపుర పల్లెలో గ్రామస్తులు గ్రామ పెద్దలతో పలు విధాల చర్చలు జరిపి జల్లికట్టు నిర్వహించరాదని తేల్చి చెప్పారు. దీనిపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ప్రతి ఏడాది ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎలాంటి అవరోధాలు లేకుండా జల్లికట్టు నిర్వహిస్తూ వస్తున్నామని ఈ ఏడాది ఎందుకు జల్లికట్టు నిర్వహించకూడదని తెలపాలని పోలీసులను డిమాండ్ చేశారు. దీంతో శనివారం పగలు శనివారం రాత్రి పసల మంద ప్రాంతంలో పోలీసులకు గ్రామస్తులకు మధ్య తీవ్ర వాదోపవాదాలు ఘర్షణ వాతావరణం ఏ పరిస్థితుల్లో ఏం జరుగుతుందో అన్న వాతావరణం నెలకొంది. ఆదివారం యథావిధిగా గ్రామస్తులు పండుగ జరుపుకునేందుకు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటుండగా పోలీసులు అక్కడే సిబ్బందితో మోహరించి జల్లికట్టు జరిగే ప్రాంతంలో ట్రాక్టర్ ట్రాలీ అడ్డుపెట్టి జల్లికట్టు జరగనీయకుండా చూశారు. ప్రతి ఏడాది మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల మధ్య ప్రాంతంలో జల్లికట్టు నిర్వహించే ఆనవాయితీ వస్తోంది. దీంతో మధ్యాహ్నం ఒంటిగంట కావస్తుండగా పసల మంద ప్రాంతంలో పదులలో ఉన్న ప్రజలు వందల్లో వేలల్లో చేరుకున్నారు. అక్కడున్న వారిలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పండుగ జరుగుతుందా? లేదా.. అన్న సందిగ్ధంలో ఉన్న ప్రజలు ఎంతకు అక్కడ నుండి కదలకుండా ఏం జరుగుతుందో చూద్దామని మండుటెండలో అలానే ఉండిపోయారు. ఇంతలో పండుగ లేదు అంటూ దండోరా వేయడం జరగడంతో అధిక శాతం మంది పండుగ జరగదన్న ఉద్దేశంతో వెను దిరిగారు. రెండు గంటల ప్రాంతంలో పెద్ద ఉప్పరపల్లి సమీపంలోని నాగిల్ల వారిపల్లె వద్ద పశువులను

జల్లికట్టు జరగదని దండోరా వేస్తున్న దృశ్యం

బెదిరిస్తుండగా విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకట నరసింహులు సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వారిని వారించారు. ఆ తర్వాత పేటూరుకు వెళ్లే బోనమంద మార్గంలో జల్లికట్టు జరుగు తుందని పోలీసులకు తెలియడంతో అక్కడికి వెళ్లి జల్లికట్టు జరగకుండా నిలువరించారు. యాదవ వీధిలో యాదవులంతా ఒకటిగా చేరి తాము ఏడాదిలో నిర్వహించుకునే పండగలలో పశువుల పండుగ ఒకటని, దాన్ని కూడా పోలీసు ఆంక్షలు కారణంగా నిర్వహించు కోలేకపోతు న్నామన్నారు. దీనిపై ఎస్సై వెంకట నరసింహులు ను 'ప్రజాశక్తి' వివరణ కోరగా జల్లికట్టు నిర్వహణకు అనుమతులు లేని కారణంగా పండుగ చేసుకోమని జల్లికట్టు మాత్రం నిర్వహించరాదని గ్రామ పెద్దలకు ప్రజలకు తెలిపామన్నారు. కాగా పెద్ద ఉప్పరపల్లె పశువుల పండుగ జిల్లాలోని అత్యంత వైభవంగా ఆనందోత్సాహాల మధ్య వేడుకగా నిర్వహించే పండుగ. ఈ పండుగను చూసేందుకు చిత్తూరు అన్నమయ్య తిరుపతి జిల్లాల నుండే కాకుండా కర్ణాటక తమిళనాడు ప్రాంతాల నుండి కూడా అధిక శాతం మంది ద్విచక్ర వాహనాలలో కారులలో వచ్చారు. తీరా పండుగ నిర్వహించడం లేదని తెలుసుకొని నిరుత్సాహంగా వెనుదిరిగారు. పండుగలు చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు రాగా వారు కూడా దుకాణాలు తెరవకనే అక్కడి నుండి నిరాశతో వెనుతిరిగారు. తరతరాల నుండి నిర్వహిస్తూ వస్తున్న జల్లికట్టు ఏడాది నిర్వహించకపోవడంపై గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో మండల పరిధిలో రోజంతా ఉత్కంఠత నెలకొంది.

మోహరించిన పోలీసులు

అవార్డు గ్రహీతకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గుండిగల్లు గ్రామానికి చెందిన రాధాకృష్ణకి తమిళనాడుకు చెందిన ఏసియన్ ఇంటర్నేషనల్ అకాడమీ రిసోర్స్ కోయంబత్తూరు చొరవతో ప్రభుత్వం తరపున డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వారు తెలిపారు. రాధాకృష్ణ 20 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు తన స్వగ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మించి అనేక రకాల సేవా కార్యక్రమంలో సామూహిక వివాహాలు, అన్నదానం, బడుగు బలహీన వర్గాల వారికి వస్త్ర దానం, అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడాన్ని గుర్తించి ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు వారు తెలిపారు. మన రాష్ట్రంలోనే కాక కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా పలు సేవా కార్యక్రమాలు చేసినట్లు గుర్తిం చిన ఆ సంస్థ తమిళనాడు ప్రభుత్వం సహకారంతో ఈ డాక్టర్ ప్రదానం

డాక్టరేట్‌ను అందుకున్న రాధాకృష్ణ

చేసినట్లు తెలిపారు. తమ గ్రామ వాసికి డాక్టరేట్ రావ డంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ గతంలో తమ గ్రామానికి ఎంపీటీసీగా పని చేశారని గ్రామ స్తులు తెలిపారు. భవిష్య త్తు లో మరిన్ని సేవా కార్య క్రమాలు చేసి ఇంకా పలు అవా ర్డులు పొందా లని గ్రామస్తు లు, బంధువు లు కోరి నట్లు ఆయన తెలిపారు.

క్రికెట్ పోటీ విజేత 'టీకేఎం పేట'

ప్రజాశక్తి- కార్వేటినగరం: యువతను క్రీడల్లో ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం.. ఆంధ్రా' క్రీడలు నిర్వహిస్తోందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిం చిన మండల స్థాయి క్రికెట్ పోటీలో విజేతలుగా నిలిచిన టీకేఎం పేట క్రీడాకారులు క్రికెట్ క్రీడా సామగ్రిని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లో క్రీడా కారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం.. ఆంధ్రా' క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విజేతలుగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని విజేతలుగా నిలవడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎంపీడీవో మోహన మురళీ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడా జట్టు నియోజకవర్గం స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీల్లో ప్రతిభ చూపి కార్వేటినగరం మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ క్రమంలో భాగంగా క్రికెట్ విజేతలుగా నిలిచిన టీకేఎం పేట క్రీడా జట్టుకు క్రీడా సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, ఈవో పీఎన్ మణి, పీడీలు మురళీకృష్ణరాజు, పలువురు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీ లో విజయం సాధించిన టికెఎం పేట జట్టు

విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం హైస్కూల్లో 1985- 86 సంవత్సరం మధ్య 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం తూగుండ్రం జడ్పీ హైస్కూల్ ఆవరణలో 38 ఏళ్ల తర్వాత ఒకటయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దొరైరాజ్ , కృష్ణన్, దేవరాజులు నాయుడు, రామానాయుడు, మాధవన్, మోహన్ పిళ్ళై, మనోహర్‌లకు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం టీచర్లకు పాదపూజ చేసి పూర్వ విద్యార్థులు తమ గురుభక్తిని చాటుకున్నారు. పూర్వ విద్యార్థుల ఒకరినొకరు పలకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కారకులైన రాజేంద్ర నాయుడు, నటరాజ్ మొదలి, ఏకాంబరరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, షబ్బీర్ అలీ, శ్రీనివాసులు, ఎం ఎం దలీ, సత్యమూర్తి, బాలకృష్ణా రెడ్డి, జగదీష్ నాయుడు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్ర మంలో టీచర్ లు దేవరాజులు మండడి, హేమ, గుణశేఖర్ నాయుడు, రిటైర్డ్ టీచర్ లు కమ్మరల్లీ, ఆర్ముగం పిళ్లై పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిసిన తూగుండ్రం హైస్కూలు విద్యార్థులు

సెబీ చే బహు భాషా కార్యక్రమాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ:

రజతోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఆసియాలో మొట్టమొదటి లిస్టెడ్ డిపాజిటరీ అయిన సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సీడీఎస్ల్), రెండు ప్రత్యేకమైన బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించినట్లు సెబీ చైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్, సీఈఓ నేహాల్ ఓరా తెలిపారు. ఆ సంస్థ రజతోత్సవ సంవత్సరాలు పురస్కరించుకొని వారు మీడియాతో మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా వినియోగదారుల మన్నలను పొందుతూ ముందుకెళుతున్నామన్నారు. మా సంస్థ ద్వారా కొత్తగా ఆవిష్కరించబడిన ఇంక్లూజివిటీ కీలక మైలురాయిగా నిలుస్తాయి అన్నారు. దేశవ్యాప్తంగా మా సంస్థను విస్తరించాలని ఉద్దేశంతో బహుభాషల్లో మా సంస్థ కీర్తిని ప్రచారం చేస్తున్నామన్నారు.

తండ్రిపై అభిమానం

జల్లికట్టులో కొడుకుల వినూత్న ప్రదర్శన

ప్రజాశక్తి -వెదురుకుప్పం: తండ్రి జ్ఞాపకాలు మరువలేక కొడుకులు జల్లికట్టులో తమ తండ్రి చిత్రపటంతో జల్లికట్టులో చెక్క పట్టీలను కట్టి అభిమానాన్ని చాటుకున్నారు. మండలంలో మాంబేడు గ్రామంలో ఆదివారం గ్రామస్తులు జల్లికట్టు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మండలాల నుంచి ఎద్దుల యజమానులు ఎద్దులతో ఆ గ్రామానికి చేరుకున్నారు. ఆ గ్రామానికి చెందిన. బోడి రెడ్డి చిన్నమ్మ రెడ్డి గత సంవత్సరం మృతి చెందాడు. తండ్రి గుర్తుకొచ్చాడో ఏమో.. బోడి రెడ్డి పరుశురామరెడ్డి తమ్ముడు భగీదర్ రెడ్డి ఇద్దరూ కలిసి తన తండ్రి జ్ఞాపకంగా కొయ్య పట్టిలలో తన తండ్రి చిత్రపటం అతికించి ఎద్దు కొమ్ము లకు కట్టి అల్లివైపు వదిలారు. అందరూ ఆశ్చర్యంగా చూస్తూ తండ్రి పై ఉన్న అభి మానాన్ని కుమా రులు ఇలా చాటు కున్నారని అభినం దించారు.

జల్లికట్టులో తండ్రి చిత్ర పటం ప్రదర్శిస్తున్న కొడుకులు

ఇస్తిమ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఇస్తిమ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

ప్రజాశక్తి -పుంగనూరు: పట్టణ సమీపంలో ఈ నెల 24 ,25 తేదీల్లో ఇస్తిమాను నిర్వహిస్తున్నారు. నిర్వహణ స్థలంలో చేపట్టిన ఏర్పాటును భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం పరిశీలించారు. మంత్రితో పాటు మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాష, జిల్లా వర్క్ బోర్డ్ ఛైర్మన్ అమ్ము, ముస్లిం మత పెద్దలు, స్టేట్ అండ్ ఫోక్ కల్చరల్ ఛైర్మన్ కొండ వీటి నాగభూషణం, న్యాయవాది అంజిబాబు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న జగన్మోహన్

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుడి కుటుంబానికి చిత్తూరు నగరానికి చెందిన గురజాల జగన్మోహన్ (జిజేఎం) ఛారిటబుల్ ఫౌండేషన్ బాసటగా నిలిచింది. చిత్తూరు నగరంలోని 10 వ డివిజన్ టిడిపి కార్యకర్త కె రవి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడు రవి కుటుంబాన్ని ఆదివారం జిజేఎమ్ ఫౌండేషన్ అధినేత గురజాల జగన్మోహన్ పరామర్శించి, ఆ కుటుంబానికి పెద్ద దిక్కయిన రవి సోదరి దేవికమ్మకు తక్షణ సాయం కింద రూ 50 వేల నగదును అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రవి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు శేషాద్రి, ఆనంద్, మదన్ తో పాటు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే నిర్వహిస్తున్న వాలంటీర్లు

జోరుగా 'కులగణన సర్వే'

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: కుల గణన సర్వే మండలంలోని సచివాలయాల్లో ఆదివారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఆన్‌లైనులో కులాలను గుర్తించేందుకు సర్వే చేపడుతున్నట్టు సచివాల సిబ్బంది ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కులాలు ఉప కులాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నట్టు ఇందుకు ప్రతి ఒక్క రూ సహకరించి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెంకటేష్ గ్రామ వాలంటరీ లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం..జనంలో టిడిపి, జనసేన

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ వైఫల్యాను జనంలోకి తీసుకుపోయేందుకు టిడిపి, జనసేన ఉమ్మడిగా 'రా.... కదలిరా' అంటూ చిత్తూరు నియోజవర్గంలో ఎన్నికల ప్రచారానికి తెరతీసింది. చిత్తూరు అసెంబ్లీ స్థానం టికెట్ అశిస్తున్న అభ్యర్థులు గురజాల జగన్మోహన్, చంద్రప్రకాష్, పిసి రాజన్, కాజూరు బాలాజీ, కఠారి హేమలత లను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే చిత్తూరులో టిడిపి జెండా ఎగురవేసేందుకు ఐక్యంగా కదులుతోంది. ఆదివారం స్థానిక మురకంబట్టులో 'రా... కదలిరా ' కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ప్రతి కుటుంబాన్ని కలుస్తూ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిజేఎం ట్రస్ట్ అధినేత టిడిపి నాయకులు గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం ఎవ్వరికి సీటు కేటా యించినా సమైక్యంగా ఉమ్మడిగా విజయం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో టిడిపి నాయకులు విజయం సాధిస్తుం దన్నారు. 'రా... కదలిరా' కార్యక్ర మానికి మురకంబట్టు ప్రజలు టిడిపి నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి దొరబాబు నాయకులు బద్రినారాయణ, జనసేన అభ్యర్థి డికె చైనత్యలతో పాటు పలువురు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రా ... కదలి రా' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

క్రైం న్యూస్

కుప్పంలో దొంగలు హల్ చల్

భారీగా దోచుకెళ్లిన దొంగలు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: కుప్పం పట్టణంలోని హెచ్‌పీ లేఅవుట్ సాయిబాబా ఆలయం సమీపంలో నివసిస్తున్న అజంత కుమారి, పార్వతి లకు చెందిన ఇళ్లలో శనివారం రాత్రి దొంగలు బంగారు, వెండి, నగదు దోచుకెళ్లారని బాధితులు పేర్కొన్నారు. రెండు ఇళ్లలో దొంగలు భారీగా బంగారం, వెండి, నగదు దోచుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుప్పం పోలీసులు ఆదివారం సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దొరబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న జి జె ఎం ట్రస్ట్ అధినేత జగన్మోహన్

ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పుట్టినరోజులు పురస్కరించుకొని టిడిపి సీనియర్ నాయకులు జి జె ఎం ఛారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన 72 కిలోల భారీ కేకును కట్‌చేసి అభిమానుల సమక్షంలో పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, రాష్ట్ర మొదలియార్ సంఘం అధ్యక్షులు సిఎంటి త్యాగరాజన్, గురజాల చెన్నకేశవ నాయుడు కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుయువత అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు,మాజీ కార్పొరేటర్లు కందా, ఈశ్వర్, ఆనంద్, శేషాద్రి, టిడిపి నాయకులు రాజశేఖర్,మదన్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎద్దుల పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న యువకులు

ఘనంగా మైలేరు పండుగ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి:

బైరెడ్డిపల్లి మండలం కుటాలవంక గ్రామంలో ఆదివారం మైలేరు (ఎద్దుల పరుగు పందెం)పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రం ఎద్దులు అధిక సంఖ్యలో పాల్గొనటం విశేషం. పోటీలో పాల్గొన్న ఎద్దులను చక్కగా అలంకరించారు. ఈ పోటీలు తిలకించటానికి పలు ప్రాంతాలు నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో గ్రామం జనసంద్రంగా మారింది. చిన్న గ్రామానికి వందల్లో ఎద్దులు తరలి రావడం గ్రామం కలకళలాడుతోంది. ఈపోటీలో ప్రథమ బహుమతి 1లక్ష రూపాయిలు, ద్వితీయ బహుమతి 75 వేల రూపాయలు, తృతీయ బహుమతి 50 వేల రూపాయలు, వికోట మండలం ఎద్దులు కైవసం చేసుకున్నాయి. ఈ పోటీలో 51 బహుమతులను నిర్వాహకులు పంపిణీ చేశారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్:

ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా అబాకస్ శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులను ఆర్.కె.అబాకస్ ఛైర్మన్, డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.రెడ్డి విమల ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ఆర్.కె.రెడ్డి, విమల మాట్లాడుతూ స్థానిక ఎం.ఆర్.పల్లి కూడలి నందు గల ఆర్.కె.అబాకస్ శిక్షణా కేంద్రం నందు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును దిశానిర్దేశం చేస్తున్న ఏకైక శిక్షణ సంస్థగా తిరుపతి నందు ఆర్.కె.అబాకస్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ అబాకస్ శిక్షణ ఇస్తూ, అందులో ప్రావీణ్యత చూపినటువంటి హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి ఆద్విక్ 3వ విభాగం నందు ప్రథమ బహుమతి పొందారన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ డాక్టర్ రామక్రిష్ణారెడ్డి, డైరెక్టర్ ఆర్.కె.విమల, అధ్యాపక బృందం బి.ప్రతాప్‌రెడ్డి అభినందనలు తెలిపారు. సైనిక, రక్షణ రంగంలో, వార్తా పత్రికలు, పోలీస్ రంగాలలో పనిచేసే ఉద్యోగుల పేద విద్యార్థిని విద్యార్థులకు రాయితీతో పాటు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు చక్కటి అబాకస్ శిక్షణ కొరకు మరిన్ని వివరాలకు 9989500074, 7386502450 సంప్రదించాలన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత జగన్‌కు లేదు

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్:

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 27సంక్షేమ పథకాలను ఎత్తి వేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆరోపించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతిలో 206అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని సుమారు రూ.400కోట్ల నిధులతో అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు సంకల్పించిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. అయితే అంబేద్కర్ పేరు మీద ఉన్న విదేశీ విద్య పథకానికి పేరు మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు జరిగాయన్నారు. వీటిన్నింటినీ దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత సీఎంకి లేదని పేర్కొ న్నారు. కార్యక్రమంలో నాయకులు చెంచురామయ్య, రహీమ్, ఇశ్రాయిల్ కుమార్, శ్రీనివాసులు, పెంచలయ్య పాల్గొన్నారు.

వన్నె రెడ్డి సంఘం భవనం నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:

వన్నె రెడ్డి సంఘం నూతన భవన నిర్మాణానికి మంజూరైన స్థలంలో ఆదివారం మంత్రి ఆర్కే రోజా భూమిపూజ చేశారు. స్థానిక బైపాస్ రోడ్డులో కొండల చెరువు సమీపంల ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వన్నె రెడ్డి కుల సంఘాల అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్ శంకర్, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.